
# అపవిత్రాత్మలచేత పీడించబడిన ఒక బాలున్ని యేసు స్వస్థపర్చాడు

**ప్రార్థన :** ప్రియమైన యేసు ప్రభువా, అపవిత్రాత్మల నుండి తమను కాపాడడానికి నీవే సమర్థుడవని, శక్తిగలవాడవని యేసు అధికారం మరియు కృపవల్లనే అది సాధ్యమని మా పిల్లలు విశ్వసించడానికి వారికి సహాయంచేయి.

పిల్లల వయసు మరియు అవసరాలకు తగిన అభ్యాస కార్యక్రమాలను ఎన్నుకోండి.



పెద్దపిల్లలు లేదా టీచర్ **మార్కు 9:14–29** చదవాలి లేదా ఆ వాక్యభాగంలో యేసు ఒక పిల్లవాన్ని స్వస్థపర్చిన విషయాన్ని కథగా చెప్పాలి. సాతాను యొక్క శక్తులన్నింటి మీద యేసుకు అధికారం ఎలా ఉందో ఈ కథ చెప్తుంది.

కథ చెప్పిన తర్వాత **ఈ ప్రశ్నలడగండి.** ప్రతి ప్రశ్న తర్వాత జవాబు ఇవ్వబడింది.


- యేసు వచ్చినప్పుడు శిష్యులేం చేస్తున్నారు. *(ప్రార్థించడానికి బదులుగా వారు వాదిస్తున్నారు. 14వ వచనం చూడండి)*
- ఆ పిల్లవాడు అపవిత్రాత్మతో ఏ విధంగా శ్రమపడ్డాడు? *(17–18 మరియు 22 వచనాలు)*
- సాతాను శక్తిని ఎదిరించి నిలబడడానికి మనమేంచేయాలి? *(విశ్వాసం కలిగి ఉండాలి 23వ వచనం)*
- దేవుని యందు విశ్వాసముంచడానికి మనకెవరు సహాయపడతారు? *(24వ వచనం)*
- ఎవరి శక్తి ద్వారా మనం సాతాను నెదిరించగలం? *(దేవునిశక్తి ద్వారా, ప్రార్థనా పూర్వకంగా 29వ వచనం)*

ఒక బాలున్ని పీడించిన అపవిత్రాత్మను యేసు ఏ విధంగా వెళ్ళగొటాడో వివరించే కథను నాటికగా ప్రదర్శించండి ఆరాధన యొక్క ముఖ్యనాయకునితో కలిసి నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. నాటికను సిద్ధంచేయడంలో పిల్లలతో మీ సమయం వెచ్చించండి. కథలోని అన్ని అంశాలు ప్రదర్శించనవసరంలేదు. పెద్దపిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

- **పెద్ద పిల్లలు**గానీ లేదా పెద్దవారు గానీ **కథకుడు మరియు తండ్రి** పాత్రలు ధరించాలి.

  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఏం చేయాలో ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి.

- **చిన్న పిల్లలు** అపవిత్రాత్మ పట్టిన **బాలుడు, తల్లి, అన్నదమ్ములు మరియు అక్కచెల్లెళ్ళ** పాత్రలు ధరించాలి.



**కథకుడు :** మార్కు 9:14–21 నుండి కథలోని మొదటి భాగం చెప్పిన తరువాత "ఆ తండ్రి ఏమంటున్నాడో వినండి" అనాలి.

**తండ్రి :** నేను మన అబ్బాయిని తీసుకొని వచ్చాను చూడండి.

**బాలుడు :** యేసు నన్ను స్వస్థపర్చాడు మీరు కూడ యేసును చూసి ఉంటే బాగుండేది.

**బాలుని తల్లి :** అవునా? ఇది నిజమేనా? మన బాబు చిన్నప్పటి నుండి అవిత్రాత్మలచేత పీడించబడుతున్నాడు కదా!

**బాలుని తోబుట్టువులు :** "అబ్బా పరిస్థితులెంత భయంకరంగా ఉండేవో మాకింకా గుర్తుంది."

"అతడు నోటిలో నురగకక్కుతూ నేలమీద పడిపోయేవాడు,"

"కొన్నిసార్లు నీళ్లలో పడేవాడు"

"మరికొన్నిసార్లు అగ్నిలో పడేవాడు."

"అతడు దాదాపుగా చనిపోయినట్టే అనిపించింది. నాకెంతో దుఃఖమొచ్చేది."

**తండ్రి :** అతనికెవరూ సహాయపడలేదు నేను యేసు శిష్యులను కూడ సహాయం కోరాను. వారు కూడ ఏమీ చేయలేకపోయారు.

**కథకుడు :** మార్కు 9:23–29 నుండి కథలోని రెండవ బాగం చెప్పి "ఆ తండ్రి ఏమంటున్నాడో విందామా?" అనాలి.

**తండ్రి :** నేను యేసును సహాయపడమని అడిగాను. ఆయనే సహాయ పడ్డాడు.

**తల్లి :** అతన్ని స్వస్థ పర్చడానికి యేసు ఏం చేశాడు?

**తండ్రి :** నమ్మే వారికి సమస్తం సాధ్యమని ఆయన నాకు మొదట చెప్పాడు. కాని నా విశ్వాసం ఎంతో బలహీనంగా ఉండింది. నమ్మడానికి సహాయం చేయమని నేను ఆయననే అడిగాను.

**బాలుడు :** అపవిత్రాత్మ నన్ను కిందపడేసి విలవిల లాడించింది. నేను గట్టిగా అరిచేలా చేసింది అందరూ నేను చనిపోయాననే అనుకొన్నారు.

**తల్లి :** బాలున్ని కౌగలించుకొని "ఓ నా బంగారు తండ్రీ!" అనాలి

**బాలుడు :** నన్ను విడిచి వెళ్ళి, తిరిగి ఎప్పటికీ రావద్దని యేసు అపవిత్రాత్మకు ఆజ్ఞాపించాడు. ఆయన నా చేయిపట్టుకొని నన్ను పైకి లేవనెత్తాడు.

**తల్లి :** దేవునికి స్తోత్రాలు

**బాలుడు :** నేనిప్పుడు స్పష్టంగా మాట్లాడగలుగుతున్నాను.

**తల్లి :** మరి యేసు శిష్యులు ఎందుకు స్వస్థపర్చలేకపోయారో?


**తండ్రి :** వారు దేవుని శక్తిని నమ్మలేదనీ, విశ్వాసంతో ప్రార్థించలేదనీ యేసు అన్నాడు.

**బాలుని తోబుట్టువులు :** "మేం కూడా యేసునందు విశ్వాసముంచాలనుకుంటున్నాం" "మా విశ్వాసాన్ని బలపర్చమని ఆయనను అడగాలనుకొంటున్నాం" "అపవిత్రాత్మలన్నింటికంటే యేసు శక్తిమంతుడు"

**కథకుడు లేదా ఎవరైనా పెద్దఅబ్బాయి/అమ్మాయి :** నాటిక ప్రదర్శన అయిపోయిన తర్వాత సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్లయితే పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్దలనడగవచ్చు.

సాతాను శక్తుల నుండి ప్రజలను యేసు విడుదలచేసిన ఇతర సంఘటనలను ఉదాహరణలుగా చెప్పమని పిల్లలనడగండి.



ప్రార్థిస్తున్న వ్యక్తి పటంగీసి దానిని చూస్తూ పిల్లలను గీయమనండి.

- పిల్లలు ఆ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి యేసు శక్తిద్వారా మనం సాతాను శక్తిని ఏ విధంగా ఎదుర్కోగలమో ఆ పటం తెలియజేస్తుందని వివరించాలి.
- ఒకవేళ మీకు ఇష్టమైతే నేల మీదపడిపోయిన పిల్లవాని చిత్రాన్నిగీసి దానికి రంగులు వేయాలి.
- పెద్దపిల్లలు ఒక సమాధినో లేక సమాధిపెట్టెనో చిత్రించవచ్చు. లేదా మరణానికి గుర్తుగా ఉండే మరేదైనా వస్తువును కూడా చిత్రించవచ్చు. దానిని చూపిస్తూ యేసు సాతానును వాని దుష్టశక్తులను మాత్రమేకాక మరణాన్ని కూడ జయించాడని వివరించాలి.

యేసు మనలను సాతాను బంధకాల నుండి ఏ విధంగా విడిపిస్తాడో వివరిస్తూ పెద్ద పిల్లలు కవితలు, పాటలు లేదా నాటికలు వ్రాయవచ్చు.

**కవిత :** కీర్తన 3:3–5లోని మూడు వచనాలను ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

**కంఠత వాక్యం :** యాకోబు 4:7.

**ప్రార్థన :** ప్రియమైన ప్రభువా కేవలం నీవు మాత్రమే సర్వశక్తి మంతుడవు నీవే మమ్ములను సాతాను శక్తుల నుండి విడిపించగలవు. మమ్మల్ని నీ ప్రేమనుండి ఏదీ దూరం చేయలేదు. మేము నిన్ను ఎంతో ప్రేమిస్తున్నాం. మా స్నేహితులకు నిన్ను గూర్చి చెప్పడానికి మాకు సహాయంచేయి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net